జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 12 జూన్ 2025 పేజీలు : 10



## నాడైనా.. నేడైనా..కాంగ్రెస్ పార్టీతోనే
# సామాజిక న్యాయం సాధ్యం



# ప్రమాదాలకు అడ్డుకట్ట

జిల్లాలో గత సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు పలు మండలాల్లో రహదారులు తెగిపోయి, పొలాలు మునిగిపోయి, అనూహ్యమైన వరదలు వచ్చి ప్రాణ నష్టం కూడా జరిగింది. గత వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయో ప్రస్తుత వర్షాకాలం అవి జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గతేడాది వచ్చిన వరదలతో చెరువులు తెగిపోయి హుజూర్‌నగర్, గరిడేపల్లి మండలాల్లో నష్టం వాటిల్లింది. వీటి మరమ్మతులకు వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టినా కొన్ని చోట్ల పనులు పూర్తికాక నేటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నింటికి నిధులు మంజూరైనట్లు చెబుతున్నా పనులు ప్రారంభం కాలేదు.



# సామాజిక న్యాయమే కాంగ్రెస్ ధ్యేయం



ప్రజాప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు

ఏ పదవిలో ఉన్నా క్రమశిక్షణతో పనిచేశా

25 ఏండ్ల నుంచి పార్టీకోసం శ్రమించాను

టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య

కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మొదటిసారి నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

## టీజీ ఎండిసి ద్వారా అన్ని రకాల నిర్మాణాలకు
# ఇసుక సరఫరా

నిర్మాణ ఏజెన్సీలు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్య క్రమంలో ఇసుక సరఫరా చేయడం జరుగుతుంది

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



## దళిత ఎమ్మెల్యే అని ఓర్వలేకే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్దన్**



**తుంగతుర్తి, జూన్ 11,(ప్రజా జ్యోతి):** దళితుడైన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ను చూసి ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్దన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటనలో ఆయన నియోజకవర్గంలో నిత్యం ప్రజా సమస్యల కొరకు, తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఎమ్మెల్యే మందుల సామెల్ ను బ్లాక్ మెయిల్ చేయాలని కొంతమంది కుట్రలు కొనసాగిస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక ఎడిటింగ్ వీడియో మార్ఫింగ్ చేసి, ప్రజాదరణ చూరగొంటున్న ప్రజాభిమాని, మచ్చలేని మహా నాయకునిపై కుట్రబుద్ధితో ప్రజలలో అభాసపాలు చేయాలనే వక్రబుద్ధితో దొంగ వీడియోలు సృష్టించారని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుండి 40 సంవత్సరాలుగా ప్రజాసేవే లక్ష్యంగా తెలంగాణ తల్లి తండ్లాటను చూసి, తెలంగాణ ప్రజల బానిస సంకెళ్లు తెంచడానికి, స్వరాష్ట్ర సాధన కొరకు ముందుండి కలబడి నిలబడి పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించడం కొరకు నిస్వార్థంగా నిజాయితీగా పనిచేసిన దళిత బిడ్డ మన ఎమ్మెల్యే మందుల సామెల్ అని కొనియాడారు. కల్పిత వీడియోలు సృష్టించడం కాదు ఎమ్మెల్యే ఎక్కడ అవినీతి చేసినారో కుట్ర దారులు నిరూపించాలని దానికి బహిరంగ చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు. ప్రత్యర్థులు కుట్ర దారులు, ఎవరైనా నమ్మకద్రోహులు ఉంటే ఎన్ని కుట్రలు చేసిన ఎమ్మెల్యే ను ప్రజలలో అబాసు పాలు చేయాలని కోటి ప్రయత్నాలు చేసినా ప్రజల మనిషి సామెల్ ను ఏమీ చేయలేరని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో పొల్లు పొల్లు పొట్టు పొట్టు గా రాష్ట్రంలోని కనివిని ఎరగని రీతిలో 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన ప్రజా నాయకుడిపై నిందలు వేస్తున్న వ్యక్తులు ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. తుంగతుర్తి ప్రాంతం అభివృద్ధి కొరకు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక దళిత ఎమ్మెల్యే గా, ప్రజా ఉద్యమ నాయకుడిగా పేరు ప్రతిష్టలు గావించబడి రాష్ట్ర రాజకీయాలలో ఉక్కు క్రమశిక్షణ కలిగిన,ఒక కమిటి మెంట్ గల వ్యక్తి మన ఎమ్మెల్యే అని కొనియాడారు. దేశంలో, రాష్ట్రంలో లిక్కర్ మాఫియాలో కోట్లాది రూపాయలు తీసుకొని జైల్లో మగ్గిన ఎంతోమంది అవినీతి తిమింగలాలను విమర్శించలేక నిజాయితీకి నిలువుటద్దం అయిన ఎమ్మెల్యే వైన్స్ షాపుల చందాలు అడిగినట్లుగా ఎడిటింగ్ వీడియోను చిత్రీకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.తుంగతుర్తి ప్రాంత అభివృద్ధి ప్రదాత, దళిత బిడ్డ, ప్రజాభిమానిపై ఇకనుండి ఎలాంటి కుట్రపూరితపు అసత్యపు ఆరోపణలు చేసిన వారు ప్రజాక్షేత్రం సునామీలో కొట్టుకపోవడం తప్పదని హెచ్చరించారు.

## నాడైనా.. నేడైనా..కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం

**కేబినెట్ విస్తరణతో మరోసారి రుజువైంది**

**ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు**



**తుంగతుర్తి, జూన్ 11,(ప్రజా జ్యోతి):** నాడైనా.. నేడైనా.. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని, ఇటీవల జరిగిన క్యాబినెట్ విస్తరణతో మరోసారి రుజువైందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్ అన్నారు. మంత్రివర్గంలో బడుగు బలహీన వర్గాలకు చోటు కల్పించిన సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ... కుల గణన చేస్తే ఏం లాభం అని ప్రశ్నించిన వాళ్లందరికీ మంత్రివర్గ విస్తరణ సరైన సమాధానంగా నిలిచిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అద్దం పడుతుందని పేర్కొన్నారు. కులగన చేస్తే బడుగు తెలంగాణలో రుజువవుతుందని తెలిపారు. జనాభా దమాష ప్రకారం ఎవరి వాట వారికి దక్కాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంకల్పంలో భాగంగానే ఈసారి మంత్రివర్గ విస్తరణలో బడుగులకు పదవులు లభించాయన్నారు. కులగలను చేస్తే ఎస్సీ బీసీలకు ఎలాంటి రాజకీయ ఇతర ప్రాధాన్యాలు చేకూర్తాయని విషయంలో తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వదిన కాంగ్రెస్ జిల్లా ఎలిమినేటి అభినయ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్,యువజన నాయకులు శిగ నజీర్, ఎల్లేష్, సందీప్, వంశీ, శివ, రేగటి సాయి, లోకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్తపుర్ లో 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమా షూటింగ్

**భూదాన్ పోచంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి)** మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' పి. మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని ముక్తపుర్ గ్రామంలోని పరిసర ప్రాంతాల్లో బుధవారం రోజున జరిగింది. ఈ సందర్భంగా కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ సినిమా నిర్మాతలు నవీన్ ఎర్నేని



రవి ఎలమంచిలి హీరోయిన్ భాగ్యశ్రీ బుర్సే కన్నడ హీరో ఉపేంద్ర రాజీవ్ కనకాల తదితర తారాగణం నటిస్తున్నారు.

## కేజిబివి లో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




**నిడమనూరు, జూన్ 11(ప్రజాజ్యోతి):**నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మీడియంలో తాత్కాలిక పద్ధతిలో విద్యాబోధన చేసేందుకు మహిళా అభ్యర్థుల నుంచి బుధవారం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎల్ . వెంకన్న , స్పెషల్ ఆఫీసర్ పద్మారాణి లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిడమనూరు కస్తూర్భాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు-1, ఇంగ్లీష్-1, ఫిజిక్స్-1, కెమిస్ట్రీ-1, బోటని-1, జువాలజీ-1, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ -(ఎంఎల్ టి) సంబంధిత సబ్జెక్టులో పీజీ,బీఈడి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు 16వ తేదీ లోగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నెం .7981086396కు సంప్రదం చాలని కోరారు.

## వానకాలం పంటలకు రైతులు యాజమాన్య మెలుకువలు పాటించాలి

**సిహెచ్ నరేష్... శాస్త్రవేత్త**



**తుంగతుర్తి, జూన్ 11, (ప్రజా జ్యోతి):** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పంటలకు యాజమాన్య మెలుకువలు పాటించి అధిక దిగుబడి సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం గడ్డి పెల్లి శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ నరేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో భారత ప్రభుత్వం మే 29 నుండి జూన్ 12 వరకు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త మరియు వ్యవసాయ అధికారులు, వానాకాలం పంటలకు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు ప్రభుత్వ సబ్సిడీలు మొదలగు అంశాల గురించి రైతులకు వివరించారు. వరి, పత్తి, మిరప, ఆయిల్ పామ్, కూరగాయలు మొదలైన పంటల సాగు లో నూతన యాజమాన్య మెలుకువలు వివరిం చారు. అనంతరం భారత నేరుగా విత్తనాలు నాటే విధానం, భూసార పరీక్షలు చెయ్యే విధానం సాగు లో నూతన యాజమాన్య మెలుకువలు వివరిం చారు. శ్రీ.అశోక్ పామాయిల్ పంట యాజమాన్యం, వివిధ హార్టికల్చర్ రాయితీ పథకాల (డ్రిప్, స్ప్రింక్లర్, పండ్ల తోటల సాగు, మల్చింగ్, పందిరి కూరగాయల సాగు ను వివరించారు. శ్రీమతి సుగంధి హోమ్ సైంటిస్ట్, మహిళా కు కుట్టు మిషన్, పుట్టగొడుగుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి తెలియజేయడంతోపాటు వ్యవసాయ విస్తరణ అధికారి వ్యవసాయ శాఖ సబ్సిడీ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి మహిత తో పాటు రైతులు పాల్గొన్నారు.

# రజక,నాయి బ్రాహ్మణ ల ఉచిత కరెంటు బిల్లులును ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

-సంక్షేమపథకాల అమలు కోసం
జూన్ 17న రజకుల మహా ధర్నా
-మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరణ
-తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య



**హుజూర్ నగర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)**రజక,నాయి బ్రాహ్మణ ల ఉచిత విద్యుత్తు పథకం పెండింగ్ కరెంటు బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలనీ తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్ చేశారు.బుధవారం హుజూర్ నగర్ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని జూన్ 17 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రజక వృత్తిదారుల ధర్నా కరపత్రను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ బకాయి కరెంటు బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించి కరెంట్లోళ్ళ వేధింపులను ఆపివేయాలని కోరారు. ఈ పథకాన్ని కేటగిరీ ఎల్ టి -2 నుండి ఎల్ టి -4 కేటగిరీకి మార్చాలని మోడ్రన్ దోభీఘాట్లు నిర్మించాలని ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు జీ.వో నెం. 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా సుమారు 1,12,586 మందికి పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. . కానీ గత సంవత్సర కాలంగా ఉచిత విద్యుత్తు పథకానికి రజకులకు రూ.187 కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ.43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ను ప్రభుత్వం విద్యుత్ శాఖకు సకాలంలో చెల్లించటం లేదు. అట్టి పెండింగ్ బిల్లులు వేలాదిగా పెరిగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో తక్షణమే బిల్లులు చెల్లించాలని తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారు.పలు చోట్ల కనెక్షన్లు కూడా కట్ చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు.ఒక్కొక్క వృత్తిదారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు బిల్లులు పెండింగులో ఉన్నాయి. వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించి (జీరో) బిల్లు అయ్యే విధంగా చేయాలని కోరారు. జూన్ 17న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరుగు మహాధర్నాకు రజక కులస్తులంతా పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ కోరుట్ల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు సట్టు శ్రీనివాస్, హుజూర్నగర్ పట్టణ లాండ్రీ అసోసియేషన్ అధ్యక్షులు ఇందిరాల నరసయ్య, ఉపాధ్యక్షులు అలవాల అంజి, ప్రధాన కార్యదర్శి ఇందిరాల రాంబాబు, అలవాల ఉపేందర్, ఇందిరల పిచ్చయ్య సహాయ కార్యదర్శి, నరసింహారావు కోశాధికారి, చిలకరాజు సైదులు, పూసపాటి నరసింహారావు, పగిళ్ళ నారాయణ, దుగ్గి నరసింహారావు, కోరుట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వే



**తుర్కపల్లి మండలం, జూన్ 11(ప్రజా జ్యోతి)** తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గజిటెడ్ అధికారులతో రెండవ రోజు బుధవారం ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అన్నిటిని పారదర్శకంగా గెజిటెడ్ అధికారులు రీ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. దేశ్యా నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, భువనగిరి ఎంపీఓ దినకర్ ,గుండాల ఎంపిఓ సలీం, రాజాపేట ఎంపీఓ ఆవుల కిషన్ , మోత్కూర్ ఎంపీఓ జనార్దన్ రెడ్డి, అడ్డగూడూరు ఎంపీఓ హేమలత, ఆలేరు ఎంపీఓ అనురాధ, మోట కొండూరు ఎంపీఓ చంద్రశేఖర్, బొమ్మలరామారం సూపరిండెంట్ జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ఆత్మకూర్ సూపరిండెంట్ లోకేశ్వర్ రెడ్డి, బీబీనగర్ సూపరిండెంట్ హరి శివకుమార్,పంచాయతీ కార్యదర్శులు శైలజ, రమాదేవి, అనురాధ, సుప్రజ, స్వరూప, రోజా జ్యోతి, సాయి ,నవీన్, వెంకటేష్ ,మణి ప్రసాద్, బాలరాజు, సందీప్ రెడ్డి, రామ్ చందర్ చంద్రమౌళి, నరసింహ, రామ్ నాయక్, అరుణ్, కారోబార్ పలుగుల ప్రశాంతి పాల్గొన్నారు

## కాంగ్రెస్ యువ నాయకుడు బాలెంల సైదులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సామెల్



**అడ్డగూడూర్, జూన్ 11 (ప్రజాజ్యోతి)** అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి మెంబర్ బాలెంల సైదులు జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఇటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందుల సామెల్ పాల్గొని సైదులు ని, కుటుంబ సభ్యులను ఆశీర్వదించడం జరిగింది . యువ నాయకుడైన సైదులు రానున్న రోజులలో అత్యున్నత హోదాలు పొందాలని, రాజకీయంగా ముందుకు సాగుతూ పేదలకు సహాయం చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల మనిషిగా సైదులు ముందుకు సాగాలని అన్నారు.టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,బాలెంల సాగర్, చిత్తలూరు సోమయ్య, నాయకులు శ్రీనివాస రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే పై విషం చిమ్ముతూ... దిగజారుతున్న సోషల్ మీడియా

ఎమ్మెల్యే ను విమర్శిస్తే రాజకీయ కాల గర్భంలో కలిసిపోవడం ఖాయం
కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి



**తుంగతుర్తి, జూన్ 11,(ప్రజా జ్యోతి):** ఏళ్లుగా వెనుకబడ్డ తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటినుండి కోట్ల రూపాయలతో అభివృద్ధి పరుస్తున్న తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ పై సోషల్ మీడియా వేదికగా కొంతమంది స్వార్థపరులు విషం చెబుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకునే ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేసిన వారు రానున్న రోజుల్లో రాజకీయ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని అన్నారు. దళిత ఎమ్మెల్యే ఆత్మాభిమానం మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అన్నారు. ఆకాశం పై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల ఆదరణ చూరగొంటున్న ఎమ్మెల్యే పై కొందరు కావాలని ఎడిటింగ్ వీడియో మార్ఫింగ్ చేసి దళిత ఎమ్మెల్యే పై కుట్ర బుద్ధితో ప్రజలలో అభాస పాలు చేయాలని వక్ర బుద్ధితో దొంగ వీడియోలు సృష్టించాలని తెలిపారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా మందుల సామెల్ వెనుక నియోజకవర్గం ప్రజలు ఉన్నారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకుంటే ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

## ఏ రంగంలో అభివృద్ధి సాధించాలన్నా... చదువు, నిరంతర శిక్షణే ముఖ్యం

– డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ, జూన్ 11, ( ప్రజాజ్యోతి ):-** విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని చదువు, నిరంతర శిక్షణ తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖరరాజుఅన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ లోటస్ స్కూల్ లో నెల రోజులు విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించిన ఉచిత వేసవి శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ప్రకటించగానే కొంతమంది జల్సాలకు, ప్రయాణాలకు సమయం కేటాయించకుండా శిబిరంలో నెల రోజులు గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, చేతి రాత,కంప్యూటర్ అంశాలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. తొలుత విద్యార్థిని విద్యార్థులకు రాజశేఖర్ రాజు అంద జేశారు. మే 10 నుండి జూన్ 10 వరకు ఉచిత శిక్షణ అందించామని ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ ముఫ్తీ ఉమర్ అఖిల్ ఖాస్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లోటస్ స్కూలు చైర్మన్ వరప్రసాద్, సమ్మర్ క్యాంపు డైరెక్టర్ ఎజాజ్ హష్మీ, గణిత బోధకులు ఎండీ. హఫీజ్, జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి. అస్లామ్, ఎండి. రఫియుద్దీన్, టీచర్లు ఫౌజియా, లూసిడా, నాజియా లు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా బ్రిడ్జి నిర్మాణ పనులు

**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్, అధికారులు**

**బ్రిడ్జి నిర్మాణ పనుల వద్ద ఆందోళన చెప్పటిన కాలనీ వాసులు**

**హుజూర్ నగర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)**ఃపట్టణంలోని గోవిందాపురం కాలని నందు రెండు కోట్ల తో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు కాంట్రాక్టర్ అధికారులు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారని కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొట్టముక్కల రాములు అన్నారు. బుధవారం హుజూర్నగర్ లోని గోవిందపురం బ్రిడ్జి వద్ద నిర్మాణ పనులను నిరసిస్తూ ఆందోళన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ పట్టణ ప్రజల కోసం రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తే బ్రిడ్జి పనులను డిజైన్ మార్చి పనులు చేస్తున్నారని విమర్శించారు. సైడ్ వాల్స్ నిర్మాణమును గతంలో ఇచ్చిన నిబంధనల మేరకు కాకుండా మోడల్ మార్చాలని దానివల్ల భారీ వర్షాల సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. పట్టణంలోని గోవిందాపురంలో సుమారు మూడువేల మంది ప్రజలు ఉండగా వారి సౌకర్యార్థం మంత్రి ఉత్తం రెండు కోట్లు నిధులు కేటాయించి బ్రిడ్జి పనులకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. పబ్లిక్



హెల్త్ అధికారులు మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్ కలిసి బ్రిడ్జి వాల్స్ పనులను మార్చివేశారని విమర్శించారు. భారీ వరదల సమయంలో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా సైడ్ వాల్స్ రోడ్డు పక్కన నుండి నిర్మించాలన్నారు. పూర్తి నాణ్యత ప్రమాణాలతో బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉండేటి బాబు, బండి భాస్కర్, దాసరి శ్రీనివాస్ వీరస్వామి, చిట్టి మల్ల మట్టయ్య, భాస్కర్, చిలక బత్తిని అలివేలు, మంగమ్మ, మర్సకట్ల దాసు, గంపల కొండలు,గంపల కొండలు దాసరి వెంకట నర్సు పాప బత్తిని కృష్ణ, అన్నమ్మ పాల్గొన్నారు.

# మధనాపురంలో బడిబాట కార్యక్రమం

**అంగన్వాడీలోనే పిల్లల భవిష్యత్తుకు పూలబాట**

చింతపల్లి జూన్ 11 (ప్రజాజ్యోతి) చిన్నారుల సమగ్ర అభివృద్ధి అంగన్వాడి కేంద్రాలలో మాత్రమే సాధ్యమవుతుందని సిడిపిఓ బి.సక్కుబాయి అన్నారు. బుధవారం మండలంలో మదనాపురం గ్రామంలోని పంచాయతీ కార్యదర్శితో కలిసి అంగన్వాడి టీచర్ మమత బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు చింతపల్లి మండలంలోని ఉన్న వివిధ అంగన్వాడి కేంద్రాలలో ఈ నెల 11 నుండి 17 తేదీ వరకు అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శిశు సంక్షేమ మండల అధికారి సక్కుబాయి తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు పిల్లలకు కావలసిన ఆట వస్తువులు, రంగురంగుల బొమ్మలు, కథల పుస్తకాలు, పిల్లల అభివృద్ధికి దోహద పడతాయి అన్నారు. చిన్నతనం నుండే పిల్లలకు విద్య



విధానం అర్థం అయ్యే విధంగా టీచర్లు భోదిస్తారని గుర్తు చేశారు. ప్రైవేటు పాఠశాలల కంటే అంగన్వాడి కేంద్రాలలోనే మౌలిక వసతులతో పాటు నాణ్యమైన విద్య అందిస్తామన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని అంగన్వాడి టీచర్ మమత కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, అంగన్వాడి టీచర్ మమత, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా అమరవరం ప్రాథమిక పాఠశాల ఎంపిక.

**-కలెక్టర్ చేతుల మీదుగా హెచ్ఎం శానం గోవర్ధన్ కు మెమొంటో ప్రధానం**

**హుజూర్ నగర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ప్రాథమిక పాఠశాల ఎంపికలో మండలానికి చెందిన అమరవరం గ్రామ ప్రాథమిక పాఠశాల ఎంపికైనట్టు పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు పెనుగొండ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో జరిగిన బడిబాట రివ్యూ మీటింగ్ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను చక్కటి పనితీరు, విద్యార్థుల ప్రగతిని రూపొందించినందుకు గాను జిల్లాలోనే అమరవరం పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ఉత్తమ పాఠశాలగా తృతీయ స్థానం పొందింది. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ,మండల విద్యాధికారి సైదా నాయక్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ సమక్షంలో పాఠశాల హెచ్ఎం శానం గోవర్ధన్ ను కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ చేతుల మీదుగా మెమొంటో, సన్మాన పత్రములతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం చాలా




చక్కగా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నారని, బోధన, బోధ నేత అంశాలు, వసతులు, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. బడిబాట కార్యక్రమాన్ని కూడా చాలా సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నేతలు కూడా వర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ్ కుమార్, పురుషోత్తమ రావు, సోమశేఖర్, నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వజ్రమ్మ పాల్గొన్నారు

## అమ్మ మాట ...అంగన్వాడి బాట



నిడమనూరు, జూన్ 11(ప్రజాజ్యోతి)ః అమ్మమాట - అంగన్వాడి బాట నిడమనురు - 5వ అంగన్వాడీ కేంద్రం వద్ద అనే కార్యక్రమం నిర్వహించారు. అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనుముల సిడిపివో ఉదయశ్రీ, ఏసిడిపివో సువర్ణ లు హాజరైయ్యారు. అమ్మమాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నిడమనురు -5వ అంగన్వాడీ కేంద్రంలో తల్లులు , పిల్లలు అమ్మ మాట ...అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు . అదేవిధంగా ప్రీస్కూల్ పిల్లల ఇంటికి వెళ్లి అంగన్వాడి స్కూల్ కి పంపించాలని తల్లులు గృహ సందర్శన చేయడం జరిగింది. ఈసందర్భంగా అనుముల సిడిపివో ఉదయశ్రీ,ఏసిడిపివో సువర్ణ లు మాట్లాడుతు అంగన్వాడికి వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు 30 రకాల కథల పుస్తకాలు,సిలబస్ 3o 4o పిల్లల ఇంటికి వెళ్లి తల్లులకు పిల్లలను అంగన్వాడి స్కూలుకు పంపించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సైదా బేగం, అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, సునీత ,అలివేలు, తల్లులు ,పిల్లలు, పాల్గొన్నారు

## చిలుకూరు మండల బి.జె పి పార్టీ నూతన కార్యవర్గం సమావేశం ఏర్పాటు



**చిలుకూరు,జూన్ 11(ప్రజా జ్యోతి):** చిలుకూరు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు బి.జె.పి చిలుకూరు మండల పార్టీ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు పొరెల్లి మహేష్ అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పోకల వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పొరెల్లి మహేష్ మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వ సంకల్పంతో మండలంలో వివిధ పార్టీ కార్యక్రమాల కార్యప్రణాళిక గురించి చర్చించుకున్నారు. ఈ సమావేశంలో స్వాతంత్ర సమరయోధులు బాలబోయిన వెంకటి, మండల కార్యవర్గం ఉపాధ్యక్షులు తిప్పిరి శెట్టి బసవయ్య, వన్నాపురం సతీష్, ముక్క భాగ్యరేఖ, ప్రధాన కార్యదర్శి కొండా శీను, కార్యదర్శులు నునవత్ నరేష్, పిండ్రాతి రాంబాబు, బానోతు సందీప్, బుడిగం వెంకటేశ్వర్లు, కోశాధికారి మునుగంటి నాగచారి, గిరిజన మోర్చా నాయకులు బోడా అనిల్, తేజావత్ పాండు నాయక్, దళిత మోర్చా నాయకులు మీసాల మట్టయ్య మండల సీనియర్ నాయకులు కోడూరు రాము,బుడిగ వీరబాబు, కొండా మణిదీప్, ఆతుకూరి కోటేష్, మేకపోతుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం

-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను, వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి -సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**హుజూర్ నగర్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో జరుగుతున్న సిపిఎం పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల సందర్భంగా హుజూర్ నగర్ కు వచ్చిన ఆయన సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా వేయలేదన్నారు. రైతు భరోసా సకాలంలో రైతులకు అందటం లేదన్నారు. వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామన్న హామీ అమలు కాలేదన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని తెలియజేసినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అభయహస్తం పేరిట 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇస్తానని తెలియజేసినప్పటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేదు అని, రాష్ట్రం అప్పుల పాలు అయిందని సాకు చూపెట్టి వాగ్దానాలను వాయిదా వేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. ఇచ్చిన వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు అందడం లేదన్నారు. కల్తీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని కల్తీ విత్తనాలు అమ్ముకుంట ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బి ఆర్. ఎస్ పార్టీలు కాలేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలు ప్రతి ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నాయే తప్ప రాష్ట్రంలో కొత్తగా నూతన ప్రాజెక్టులు చేపట్టడం లేదన్నారు. పాలమూరు, ప్రారంభమవుతున్నందున పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఇప్పటికే 12 గురుకుల పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేసుకుని పాఠశాలలు, కళాశాలలు నిర్వహిస్తున్నాయని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చేపట్టాలన్నారు. ఆపరేషన్ కాగార్ ను వెంటనే నిలిపివేయాలన్నారు. పాకిస్తాన్ తో చర్చలు జరపడానికి ప్రభుత్వానికి సమయం ఉంటుంది గానీ మావోయిస్టులతో చర్చలు జరపడానికి సమయం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం మారణ కాండను కొనసాగించటం దుర్మార్గమన్నారు. మావోయిస్టులతో చర్చలు జరిపి మారణకాండ నాపాలని ఇప్పటికే తమ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. 2026వ సంవత్సరం వరకు మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ప్రకటించడం సరైంది కాదన్నారు. మావోయిస్టులను చత్తీస్ గడ్ అడవుల నుండి వెళ్లగొట్టి ఆ అడవులను కార్పోరేట్ శక్తులకు దారా దత్తం చేయాలని కేంద్ర ప్రభుత్వం హత్యాకాండ కొనసాగిస్తుందన్నారు. ఈ హత్యాకాండలో అమాయకులు కూడా బలవుతున్నారని విమర్శించారు. ఇజ్రాయిల్, గాజా పై యుద్ధం చేస్తుందని గాజా ఇప్పటికే స్మశాన వాటికగా మారిందన్నారు. ఈ నెల 17న గాజా కాల్పులు నిలిపివేయాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపు ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, కొదమగుండ్ల నగేష్, వట్టెపు సైదులు, మండల కార్యదర్శులు పోసనబోయిన హుస్సేన్, మాలోత్ బాలునాయక్, సిరికొండ శ్రీను, ఐద్వాజిల్లా అధ్యక్షురాలు తంగెళ్ళ వెంకట చంద్ర, నాయకులుశీలం శ్రీను, తుమ్మకొమ్మ యోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, నర్సింగ్ లింగమ్మ, రేపాకులవీరస్వామి, ఇందిరాల త్రివేణి, నకినబోయిన శంభయ్య, పాశం వీరబాబు, పంగా వెంకటి, దుగ్గి వేణు, మీసాల వీరబాబు, ఇంటితిరపయ్య, ముసిని శంభయ్య, ఉపతల గోవిందు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికులు జర్నలిస్టులు.

వారికి సత్వరంగా ఇళ్ల స్థలాల పట్టాలివ్వాలి..!
– బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్



**మిర్యాలగూడ,జూన్ 12, ( ప్రజాజ్యోతి ):** ప్రజా సమస్యల పరిష్కారానికి వారధులు... నిరంతర శ్రామికులు జర్నలిస్టులని, జీతభత్యాలు లేని వారికి కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల విధి అని అన్నారు బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్. బుధవారం మిర్యాలగూడ పట్టణానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడజర్నలిస్టులకు సత్వరంగా ఇళ్ల స్థలాల పట్టాలివ్వాలన్నారు. ఈ మేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ తో సమస్యను వెంటనేపరిష్కరించాలంటూ కోరారు. ఈ సందర్భంగా ఆయనను జర్నలిస్టులు ఎన్ఎస్పి అతిథి గృహంలో కలసి ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తున్న సమయంలో ఇళ్ల స్థలాలకోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే అధికారులు సానుకూలంగా స్పందించినప్పటికీ, పట్టాలిచ్చే ప్రక్రియపై రెవిన్యూ శాఖ అధికారులు ఇంకా కసరత్తులు చేస్తున్నారని ఇంకా కొలిక్కి రాలేదని విలేఖరులు సురేందర్ కు వివరించారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు ఫోన్ చేసి సత్వరం పట్టాల పంపిణీ చేపట్టాలని కోరారు.ఇదే అంశం పై తన అధికారిక లేఖను అందజేశారు. సురేందర్ ఇచ్చిన లేఖను విలేకరులు సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు అందజేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, ఎండి.అస్లామ్, జి. వెంకన్న, గుండా మహేష్, ఎం.నాగేందర్, పాలకూరి నాగరాజు, వేణుప్రసాద్ రెడ్డి, ఎలుగు బల్లి వెంకట్ తదితరులున్నారు.

# గ్రామాల లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**చిట్యాల జూన్ 11(ప్రజా జ్యోతి)బీ** భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల తహసిల్దార్ జి కృష్ణ నాయక్,నయాబ్ తహసిల్దార్ బి విజయ అన్నారు. చిట్యాల మండలం లోని రెవెన్యూ సదస్సులో బుధవారం 9వ రోజు కొనసాగాయి.మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో తహసిల్దార్ శివనేనిగూడెం లో నాయాబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో సదస్సులు కొనసాగాయి.భూ సమస్యలపై రైతులు శివనేనిగూడెంలో 17,పిట్టంపల్లిలో 43 దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. అధికారులు రైతుల నుండి దరఖాస్తులు తీసుకొని రసీదు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్వేయర్ రజనీకాంత్,ఆర్ ఐ లు అమర్నాథ్ రెడ్డి,జానీ షరీఫ్,సీనియర్ అసిస్టెంట్ శశిధర్ జూనియర్ అసిస్టెంట్ సిబ్బంది కృష్ణవేణి,దయాకర్,రమేష్ హరిప్రీత్ రెడ్డి,విజయ్,ఫరీద్, నదిమ్,దయాకర్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన పనులు... పూర్తయ్యేది ఎన్నడూ..!

నిర్మాణంలో ఉన్న ఎస్టీ గురుకులాన్ని పరిశీలించిన టి ఆర్ జి ఎస్ బృందం



**దామరచర్ల, జూన్ 11,( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రమైన దామరచర్ల శివారులో నిర్మాణం జరుపుకుంటున్న గిరిజన బాలుర గురుకులపాఠశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గురుకుల భవనం నిర్మాణ పనులను రాష్ట్ర బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్ మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు నత్తనడకనకొనసాగుతున్నాయన్నారు. ప్రారంభించి ఏళ్లు గడిచిన ఇప్పటికి కేవలం 10 శాతం పనులు కూడా పూర్తి కాలేదన్నారు . సొంతభవనం నిర్మాణం పూర్తి కాకపోవడంతో గురుకుల విద్యార్థులు దామరచర్లలో నార్కెట్ పల్లి – అద్దంకీ హైవే ప్రక్కన కనీసం ప్రహరీ గోడ కూడా లేనటువంటి అద్దె భవనములో అరకొర వసతుల తో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు తరగతి గదులు సరిపడ లేకపోగా, డార్మెటరీస్,స్నానపుగదులు, మరుగుదొడ్లు కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా లేని పరిస్థితి ఉందన్నారు. రక్షిత మంచినీరు లేదన్నారు.దీంతోగురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ప్రభుత్వ సంకల్పం గాడి తప్పే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో సంబంధిత అధికారులు, భవన నిర్మాణ గుత్తేదారులతో చర్చించి, వెంటనే భవన నిర్మాణం పనులు పూర్తి చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనావత్ శ్రీను నాయక్,నల్గొండ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్లో ఫోటోలను పొందుపరచాలి



జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర రావు



**భూదాన్ పోచంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి)** రాబోయే రెండు రోజులలో మంజూరు ఇచ్చిన అన్ని ఇండ్లకు ముగ్గులు పోయించి ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్లో ఫోటోలను పొందుపరచాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర రావు బుధవారం రోజున పంచాయతీ కార్యదర్శులను, వార్డ్ అధికారులను ఆదేశించారు. భూదాన్ పోచంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర రావు మండలానికి సంబంధించి 22 గ్రామాలలో అలాగే మున్సిపాలిటీకి సంబంధించిన అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 695 ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితులలో మొబైల్ అప్లికేషన్లో ఫోటోలు నమోదు చేస్తేనే మంజూరు అయిన ఇల్లు ప్రారంభ స్థాయికి వచ్చినట్లుగా పరిగణించబడుతుందని అన్నారు.అదేవిధంగా అన్ని పాఠశాలలోనూ పారిశుధ్యం మధ్యాహ్న భోజనం, ఎలక్ట్రిసిటీ తరగతి గదుల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని ఉపాధ్యాయులకు పాఠశాల కమిటీలకు సూచించారు. ఎంపీడీవో ఎంఈఓ లు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో భాస్కర్ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# మండలానికి నాలుగు ఉత్తమ అవార్డులు



జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఛత్రు నాయక్



**గరిడేపల్లి,జూన్ 11(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి నాలుగు ఉత్తమ అవార్డులు వచ్చినట్లు మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ తేజశ్రీ నందలాల్ పవర్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయు డిగా నాణ్యమైన గుణాత్మకమై న విద్యను విద్యార్థులకు అందించిన గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పానుగోతు ఛత్రు నాయక్ కి,ఉన్నత పాఠశాలగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరిడేపల్లికి,ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపీయుపిఎస్) సర్వారం కి,పదవ తరగతి ఫలితాల్లో 534 మార్కులతో మండల టాపర్ గా నిలిచిన కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆవుల పావని ఉత్తమ అవార్డు పొందినట్లు తెలిపారు. మండలానికి అవార్డులు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.మండల విద్యాధికారి ఛత్రు నాయక్ ని అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు అవార్డులు దోహదపడుతాయని విద్యార్థులు కృషి,పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. విద్యలో నాణ్యత, నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రశంసాపత్రం ఇవ్వడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కీతవారిగూ డెం ప్రధానోపాధ్యాయురాలు ఎం సువర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు ఎం.రాజా రావు, గడ్డిపల్లి ప్రధానోపాధ్యాయురాలు నాగ మణి, గోవిందు, వెంకటేశ్వర్లు, బి.సైదులు, ఆవుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆపద కాలంలో కొండంత అండ సీఎం రిలీఫ్ ఫండ్

బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ



మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజాజ్యోతి ): ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు కొండంత అండగా ఉంటుందన్నారు డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలు. బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక క్యాంప్ కార్యాలయం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బెజ్జం నాగరాజు ఆధ్వర్యంలో లబ్ధిదారుడు దబ్బికార్ మల్లేష్ కి 56,500 రూపాయల చెక్కును అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్, సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీకి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము అని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, 25న వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, లక్ష్మణ్,బంటు శ్రీనివాస్, శ్రీనివాస్ రాథోడ్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## వేముల వెంకటేష్ మృతి వడ్డెర కులస్తులకు తీరనిలోటు



**కోదాడ టౌన్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** వేముల వెంకటేష్ మృతి వడ్డెర కులస్తులకు తీరనిలోటుని ఆ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. నేడు హైదరాబాదులో జరిగే దశదినకర్మకు నియోజకవర్గ వ్యాప్తంగా వడ్డెర కులస్తులు పాల్గొనాలని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. వడ్డెర కుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అభిప్రాయపడ్డారు. నిరంతరం కుల సంక్షేమానికి పాటుపడ్డ ఆయన మృతి తీవ్రంగా కలిచి వేచిందని అన్నారు. వంటి పులి వెంకటేష్,ఉప్పతల శ్రీనివాసరావు, ఒర్సు దుర్గారావు,ఉప్పతల కోటేశ్వరరావు, గుంజ సైదులు, వేముల భాస్కర్, చింతల నాగేశ్వరావు, వంటిపులి శ్రీను, చింతల లింగయ్య, వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

## నేడే పోచంపల్లిలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన

సంబంధిత అధికారులతో ఏర్పాట్లు పూర్తి

– జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భూదాన్ పోచంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి)** భూదాన్ పోచంపల్లిలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం రోజున పర్యటిస్తున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూదాన్ పోచంపల్లి మండలంలోని టూరిజం పార్కులో సంబంధిత అధికారులతో సమీక్షించారు. అలాగే పోలీస్, రెవెన్యూ శాఖ, చేనేత మరియు జౌళి శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఇ ఇ అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఈ ఈ పంచాయతీ రాజ్, వైద్య శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డీసీపీ అక్షాంక్ష్ యాదవ్, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఎసిపి, ఏ.డి హ్యాండ్ లూమ్స్ ,పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా మండల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మాణం

**ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**



**చివ్వెంల జూన్ 11(ప్రజా జ్యోతి):** చివ్వెంల మండల కేంద్రంలో కమిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్,మండల కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లుమాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జులై 7 న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మండలం లోని ప్రతి గ్రామంలో నిర్వహించాలని ప్రతి గ్రామంలో జెండా దిమ్మెలు నిర్మాణం చెయ్యాలని తెలియజేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేసాడని,ప్రతి సంక్షేమ పథకం లో మందకృష్ణ మాదిగ పోరాటం ఉందని తెలిపారు. మాదిగ జాతి పాటు పడిన వ్యక్తికి పద్మశ్రీ రావడం ఎంతో సంతోషాదయకమని,ఆ పద్మశ్రీ పేద వర్గాలకు వచ్చిందని,జాతి కోసం చేసిన పోరాటాన్ని గ్రామాలలో తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని,దాంట్లో భాగంగా ఎల్ ఈ డి స్క్రీన్ లు ఏర్పాటు చేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానాన్ని చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొంగల సతీష్,ఎంఎస్పి మండల అధ్యక్షుడు చెరుకుపల్లి కిరణ్,జిల్లా నాయకులు చెరుకుపల్లి సతీష్,మెరిగ ఈదయ్య,ఆది మల్ల మోహన్,సిరపంగి శ్రీకాంత్,గోపీచంద్,మొండి కత్తి మనోజ్,మొండి కత్తి గోపీచంద్,బొడ్డు జానీ, ఊట్కూరి ప్రసాద్,ఏర్పుల అమ్మయ్య, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నాప్‌కు గురైన బాలున్ని ఏడుగంటలలోపు ఛేదించిన పోలీసులు






- మగ పిల్లలపై ప్రేమతోనే బాలున్ని కిడ్నాప్
- సేఫ్ గా బాలున్ని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**నల్గొండ జూన్ 11 (ప్రజా జ్యోతి)** నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నాప్ కు గురైన బాలున్ని నిందితుల చెరనుంచి తప్పించి నల్లగొండ జిల్లా పోలీసులు సేఫ్ గా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కేసు వివరాలను నల్లగొండ డీఎస్పీ శివారాంరెడ్డి బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. మిర్యాలగూడెం మండలం తుంగపాడు గ్రామానికి చెందిన బైరం అంజిబాబు-భాగ్యలక్ష్మి దంపతులకు సుమారు 20నెలల వయస్సున్న సోమేశ్వర కుమార్ అనే కుమారుడు ఉన్నాడు. ప్రస్తుతం భాగ్యలక్ష్మి 8నెలల గర్భవతిగా ఉంది. అయితే.. ఆమెకు అనారోగ్య సమస్యతో ఈనెల8న ప్రభుత్వాసుపత్రిలో చేరింది. ఈమెకు కేర్ టేకర్ గా ఆసుపత్రికి వచ్చిన కుచం పార్వతమ్మ ఆసుపత్రి ఎదుట బాలుడు సోమేశ్వర్ ను ఆడిస్తోంది. హైదరాబాద్ లోని దమ్మాయిగూడకు చెందిన నారాయణదాసు అరుణ, జంతిక సుక్కమ్మ ఇరువురు పార్వతమ్మతో ఆసుపత్రి ఆవరణలో పరిచయం పెంచుకున్నారు. పార్వతమ్మకు భోజనం చేయడానికి వెళ్లగా, అరుణ, సుక్కమ్మ సోమేశ్వర్ ను కిడ్నాప్ చేశారు. బాధితులు వెంటనే టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నల్లగొండ పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి ఆసుపత్రి సీసీ ఫుటేజీ పరిశీలించి, బస్ స్టాండ్ లో విచారణ జరిపి సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్థులను గుర్తించారు. గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామంలో సుగుణ తల్లి గారింటి వద్ద నిందితులను పట్టుకుని, బాలుడిని సురక్షితంగా నల్లగొండకు తీసుకొచ్చారు. నారాయణదాసు సుగుణ కుమారుడు ఏడాది క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆమె ఎలాగైనా మగపిల్లలపై ప్రేమతో, ఒక బాలుడిని తీసుకుని వచ్చి పెంచుకోవాలని దురాలోచనతో ఉండేది. దమ్మాయిగూడలో తాను నివసిస్తున్న ఇంటి పక్కన గల మరో జంతిక సుక్కమ్మతో ఈ విషయం చెప్పగా, వారిద్దరు కలిసి నల్లగొండ బస్ స్టాండ్, ఆసుపత్రి ఏరియాలో చిన్న పిల్లలు వారి తల్లిదండ్రులతో ఉంటారు. వారి తల్లి తండ్రులు లేని సమయం చూసి పిల్లవాడిని కిడ్నాప్ చేసి ఎవరికి తెలియకుండా హైదరాబాద్ కు తీసుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల10న నేరస్తులు ఇద్దరు కలిసి నల్లగొండ గవర్నమెంట్ ఆసుపత్రిలో బాలుడిని కిడ్నాప్ చేశారు. కానీ, ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఇద్దరు మహిళలు అడ్డంగా దొరికిపోయారు. ఈ కేసును డీఎస్పీ శివరాం రెడ్డి అధ్వర్యంలో ఛేదించిన టూ టౌన్ సీఐ రాఘవ రావు, నార్కెట్ పల్లి సీఐ నాగరాజు, నల్లగొండ టూటౌన్ ఎస్ఐ సైదులు, ఎస్ఐ సతీష్, భువనగిరి పట్టణ సీఐ రమేశ్, హెడ్ కానిస్టేబుల్ రాజు పి.రాజు, కానిస్టేబుల్ సాగర్ల శంకర్, లావూరి బాలకోటి, జానకి రామ్, తిరుమలేష్ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## పంచ్ కొట్టాడు... బంగారు పతకం సాధించాడు...!



**తైక్వాండో లో గోల్డ్ మెడల్**

**గెలిచిన చిన్నారి భువనేశ్వర్**

**అభినందించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు**

**దామరచర్ల, జూన్ 11,( ప్రజాజ్యోతి ):** విద్యలోనే కాకుండా... ఆత్మరక్షణ కోసం శిక్షణ తీసుకుంటున్న తైక్వాండో లోను చురుకైన ప్రతిభను కనబరుస్తూ ... తన పంచులతో ప్రత్యర్థిని మట్టి కరిపించి బంగారు పతకం సాధించాడు ఏడవ తరగతి చిన్నారి ఆలంపల్లి భువనేశ్వర్. దామరచర్ల మండలంలోని తెట్టకుంట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆలంపల్లి వసంత్ కుమార్, చామంతి దంపతుల కుమారుడైన భువనేశ్వర్ దామరచర్ల కేంద్రంలో నోబుల్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతూ మరోపక్క తై క్వాండోలో శిక్షణ తీసుకుంటున్నాడు. మంగళవారం నల్లగొండలో ది తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ యునైటెడ్ నల్గొండ డిస్ట్రిక్ట్ టైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారి భువనేశ్వర్ ను బుధవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు అభినందించి, శాలువాతో సన్మానించారు. కుమారుని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులనుఅభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు క్రీడలు, ఆత్మరక్షణ విద్యలను నేర్చుకొని గుర్తింపు తెచ్చుకోవాలన్నారు.

## భూభారతి చట్టంతో భూములకు భద్రత,భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది...!

**- ఎమ్మెల్సీ శంకర్ నాయక్**



**దామరచర్ల, జూన్ 11,( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత, సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. బుధవారం దామరచర్ల మండలం ఉమ్మడి దిలవర్పుర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు వివరించారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ధరణి స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం కేవలం ఏడాది కాలంలోనే 'భూభారతి' చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలోని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణి వ్యవస్థ వల్ల ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు. రైతులకు న్యాయంజ రగలేదన్నారు. ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలు పార్టీ ఎల్లప్పుడు రైతుల సంక్షేమమే లక్ష్యంగాపనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జవహర్లాల్, ఆర్ ఐ లు డి సతీష్, సురేందర్ సింగ్, తాజా మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, రైతులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**గరిడేపల్లి,జూన్ 11(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పాత అప్పనపేట గ్రామంలో కొలువుదీరిన పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు అలహరి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి మంగళ స్నానాలు,అభిషేకాలు చేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పండితుల వేద మంత్రోచ్ఛార ణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు.సుప్రభాతం, తోవరణ, అలంకరణ, ప్రబోధిత, ఆరగింపు,మూల విరాట్ లకు అభిషేకం,అలంకరణ,సహస్ర కుంకుమార్పన,ఎదుర్కోలు, స్వామి కళ్యాణం,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గరిడేపల్లి కి చెందిన పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ దంపతులు 32 వేల రూపాయలతో వెండి కిరీటం,అప్పనపేట గ్రామానికి చెందిన బొమ్మ రెడ్డి కరుణాకర్ రెడ్డి,సౌజన్య దంపతులు 26 రూపాయలు విలువగల వెండి పాదాలు,కుక్కల రామ్మూర్తి నాగమణి దంపతులు 58 వేల రూపాయలతో స్వామి వారికి వెండి వక్షస్థలం విరాళంగా స్వామి వారికి అందజేసినట్లు నరసింహాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సమాచారం ఇవ్వకుండా రెవిన్యూ సదస్సులు నిర్వహించరాదు

**బి.జె.పి మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్**



**చండూరు జూన్ 11 (ప్రజా జ్యోతి):** చండూరు మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును ప్రజలకు, రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కనీసం డప్పు చప్పుడు వేయకుండ రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారని బి జె పి చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ తెలిపారు. గుట్టు చప్పుడు కాకుండా చండూరు మునిసిపాలిటీ ఆవరణంలో రెవెన్యూ అధికారులు సదస్సులను ప్రజలకు రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఆయా వార్డులలో డప్పు చప్పుడు వేయించి రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన కోరారు. ఇలా చేయని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఆయన వెంట రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి పార్టీ ప్రధాన కార్యదర్శి భూతరాజు స్వామి లు ఉన్నారు.

# భూభారతి లో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలిస్తాం

**తాహసిల్దార్ దరావత్ లాలూనాయక్**



**పెన్ పహాడ్ మండలం జూన్ 11(ప్రజా జ్యోతి) :** భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని తాహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అన్నారు .రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా రెవిన్యూ సిబ్బంది అవసరమైన చోట క్షేత్రస్థాయిలో విచారణ జరిపి భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తాసిల్దార్ తెలిపారు.బుధవారం పెన్ పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సు లో98 దరఖాస్తులు రాగా అనంతారంలో 52 బుధవారం మొత్తం 150 దరఖాస్తులు వచ్చినాయని తాసిల్దార్ తెలిపినారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంపై ఏప్రిల్ మాసంలో అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా రైతుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించి రసీదులు అందజేశారు. చిన్న చిన్న సమస్యలు వెంటనే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. మిగత ధరఖాస్తులు పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాద, ఎం ఆర్ ఐ రంజిత్ రెడ్డి, ఏ ఆర్ ఐ అజీజ ఉన్నిసా బేగం , నజీర్ అజారుద్దీన్ పుష్పలత సైదులు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ లో.. ఆల్ ఇండియా 29వ ర్యాంకు సాధించాడు

**ఐ ఐ టి ర్యాంకర్ బి. సాయి ఠాకూర్ ను అభినందించిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు**



**మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజాజ్యోతి ):** ఇటీవల విడుదలైన ఐఐటి ఫలితాలలో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా 29వ ర్యాంక్ సాధించిన పట్టణానికి చెందిన బాణావత్ సాయి ఠాకూర్ ను బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ప్రత్యేకంగా అభినందించారు. పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాణావత్ స్కైలాబ్ నాయక్ కుమారుడైన సాయి ఆల్ ఇండియా ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా స్థాయిలో 29వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఈ ఘనత మిర్యాలగూడకు గర్వకారణం అని, ఎంతోమంది యువతకు ఆదర్శమని అన్నారు. చదువులో సాయిని వెన్ను తట్టి ప్రోత్సహించిన తల్లిదండ్రులు కుటుంబ సభ్యులను అభినందించారు. మరింత ప్రతిభ చూపుతూ సాయి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అతనికి ప్రభుత్వం నుండి గానీ, వ్యక్తిగతంగా కానీ ఏ సహాయ సహకారాలు అందించటనికైనా తమ సిద్ధంగా ఉన్నామని భరోసా కల్పించారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. పాఠశాలలకు సౌకర్యాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్, బాలు నాయక్, కొర్ర కృష్ణ కాంత్ నాయక్, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, నాగు నాయక్, కోట ఈశ్వర్ కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బీసీ కులాలలో చైతన్యం కోసం గ్రామ బాట కార్యక్రమం



**చండూరు జూన్ 11 (ప్రజా జ్యోతి):** మన ఆలోచన సాధన సమితి (మాస్) బీసీ కులాలలో చైతన్యం కోసం గ్రామ బాట కార్యక్రమంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి (మాస్) వడ్డేపల్లి దశరథ్ సాగర్ వ్యవస్థాపక సభ్యులు, గోద మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్యటించడం జరిగింది. ఈ నెల 15 ఆదివారం రోజు ప్రతి మున్సిపల్, మండల కేంద్రాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లెట్ల సురేష్, బలుగూరి శేఖర్, మొగుదాల రాములు, బొమ్మకంటే దేవేందర్, పరమేష్, బిక్షం, కల్లెట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే కాంగ్రెస్ ధ్యేయం

ప్రజాప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు
ఏ పదవిలో ఉన్నా క్రమశిక్షణతో పనిచేశా
25 ఏండ్ల నుంచి పార్టీకోసం శ్రమించాను
టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య



**నల్లగొండ- జూన్ 11 ( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య అన్నారు. టీసీసీసీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మొదటిసారి నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత కొన్నేండ్లుగా తాను పార్టీకి పనిచేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకుని టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, సీనియర్ నేత జానారెడ్డికి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్? కుమార్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్?మహేష్? కుమార్?గౌడ్ కు, ఎంపీ రఘువీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత 25ఏండ్లనుంచి కాంగ్రెస్ అధిష్ఠానం ఏ పదవి ఇచ్చినా, ఏ కార్యక్రమం అప్పజెప్పినా నిబద్ధతతో పనిచేశానని, గత పదేండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో పేద, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేశానని చెప్పారు. గత ప్రభుత్వంలో సంక్షేమపథకాల్లో పేదలకు లబ్ధిచేకూరలేదని, అలాఅమలు కానీ ఎన్నో పథకాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తోందని అన్నారు. మంత్రి పదవులతోపాటు, పార్టీ పదవులు కేటాయించడంలో పార్టీ సామాజిక న్యాయం పాటించిందని అన్నారు. 30 ఏండ్లనుంచి పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణను పూర్తిచేశారని, బీసీ కులగణన చేపట్టారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, మహాలక్ష్మీ పథకం, గ్యాస్? సబ్సిడీ, రైతు పెట్టుకుని అమలు చేస్తోందని చెప్పారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ వర్గాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్? పదవులు, మంత్రి పదవుల్లోనూ సామాజిక న్యాయం పాటిస్తోందని అన్నారు. తాజాగా జరిగిన టీపీసీసీ కార్యకవర్గంలోనూ సామాజిక న్యాయమే ఎజెండాగా పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు చోటు కల్పించడపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లుగా చెప్పారు. నల్లగొండ జిల్లాలో ఇద్దరు ఎస్సీలు, ఇద్దరు ఓసీలకు పార్టీ రాష్ట్ర పదవుల్లో చోటుకల్పించడం గర్వకారణమని అన్నారు. ఎమ్మెల్సీలు విషయంలోనూ నల్లగొండ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులకు ఎమ్మెల్సీలుగా పదవులు ఇచ్చిందని చెప్పారు. పార్టీ గెలుపు కోసం పనిచేస్తున్న కార్యకర్తలను పార్టీ హైకమాండ్ గుర్తిస్తుందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడి, గెలుపే లక్ష్యంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తనకు అప్పగించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి ద్వారా నిబద్ధతతో పనిచేశానని, పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్సాహంగా పనిచేసి గెలుపునకు కృషిచేశానని చెప్పారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, దళిత, ఎమ్మార్పీఎస్ నాయకులు వచ్చి ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# టీజీ ఎం డి సి ద్వారా అన్ని రకాల నిర్మాణాలకు ఇసుక సరఫరా

నిర్మాణ ఏజెన్సీలు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి
ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్య క్రమంలో ఇసుక సరఫరా చేయడం జరుగుతుంది
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ- జూన్ 11 ( ప్రజా జ్యోతి )** ఇకపై అన్ని రకాల నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీ ఎం డి సి ) ద్వారానే సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు .ఇందుకుగాను ఇరిగేషన్ ప్రాజెక్టులు, ప్రభుత్వ పనులు,ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పనుల వారిగా సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు జాబితాలను సమర్పించాలని కోరారు .బుధవారం ఆమె తన చాంబర్లో ఇందిరమ్మ ఇండ్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, మిషన్ భవిత కేంద్రాల నిర్మాణం, ప్రభుత్వ పనులకు సరఫరా చేసే ఇసుక సరఫరా పై సమీక్ష నిర్వహించారు .రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్న మొత్తం నుండి అధిక మొత్తంలో అవసరమయ్యే ఇసుకను ఇకపై టి జి ఎమ్ డి సి ద్వారా మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అందువల్ల అన్ని నిర్మాణ ఏజెన్సీలు ప్రభుత్వ నియమ నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్థానిక వాగుల నుండి నేరుగా ఇసుకను తీసుకోవద్దని, అవసరమైన ఇసుకకై ముందే అనుమతులకు సమర్పించాలని, ఇందులో భాగంగా ఆయా మండలాల వారీగా ఇసుక లభ్యమయ్యే వనరులను మైనింగ్ శాఖ జాబితా సమర్పించాలని జిల్లా మైనింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణ పనుల వివరాలను సైతం జాబితా సమర్పించాల్సిందిగా జిల్లా ఇరిగేషన్ అధికారిని ఆమె ఆదేశించారు.ఆయా నిర్మాణాలకు సంబంధించి ఎంత ఇసుక అవసరమో అంతే వినియోగించాలని, పరిమితికి మించి ఇసుకను వినియోగించరాదని తెలిపారు .ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత క్రమంలో ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు .ఇందుకుగాను ఆయా ప్రాజెక్టుల కింద పనులు జరిగేచోట కొత్త ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇకపై డి ఎం ఎఫ్ టి, ఎస్ డి ఎఫ్ ద్వారానిధులు మంజూరు చేయవలసి వస్తే నిధుల మంజూరు సమయంలో తప్పనిసరిగా టిజీ ఎం డి సి ద్వారా అనుమతి పొందిన ఇసుక బిల్లులను సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలలో సైతం ఇసుకకు టీజీఎండిసిఅనుమతులు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైనింగ్ అధికారి శామ్యూల్ జాకబ్, గృహ నిర్మాణ సంస్థ పిడి రాజ్ కుమార్, జిల్లా ఇరిగేషన్ అధికారి నాగార్జున, వై టి పి ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుపతయ్య , ఇరిగేషన్ ప్రాజెక్టు ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**నాంపల్లి, జూన్,11(ప్రజా జ్యోతి):**మండల కేంద్రానికి చెందిన కర్నాటి సత్తయ్య ఇటీవలే మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఆర్థిక సహాయం సత్తయ్య కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ వస్త్ర వ్యాపారి కర్నాటి నాగరాజు, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు కర్నాటి మహేశ్, టి యు డబ్ల్యూ జె మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు దు కామిశెట్టి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు ఎదుల్ల రాములు, గాదేపాక రమేష్,కామనబోయిన యాదయ్య, పూల శంకర్, పూల దయాకర్, బచ్చనబోయిన బిక్షం తదితరులు పాల్గొన్నారు

## తూముల భుజంగరావును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**పెన్ పహాడ్ జూన్ 11(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు ను పరామర్శించిన నాగులపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం పెన్ పహాడ్ తూముల భుజంగరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో భగవంతుని కృపతో సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సంకరమద్ది సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేఖ ఇంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు నారాయణ కృష్ణా రెడ్డి, సంకరమద్ది దామోదర్ రెడ్డి, నారాయణ పాపిరెడ్డి, మీసాల సోమయ్య, మాజీ సైనికుడు ఎపూరి నాగేష్, మీసాల ఇంద్రయ్య, సంకరమద్ది జగ్గారెడ్డి, అద్దాల వెంకన్న, మీసాల వెంకన్న, ఆదెపు మహేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**చందూరు జూన్ 11 (ప్రజా జ్యోతి):** చందూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన తీరందాసు శివ బుధవారం గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఇతను ఒక ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. పనిచేస్తున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందడం జరిగింది.

# విద్యార్థుల సంఖ్య పెంపునకు ప్రతి ఒకరు కృషి చేయాలి
# రాబోయే విద్యా సంవత్సరాన్ని విజయవంతం చేయాలి




తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీ కే శ్రీనివాస చారి ...



**నడిగూడెం, జూన్ 11 , ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలంలోని కరివిరాల గ్రామంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీ కె.శ్రీనివాస చారి గారు మరియు డిప్యూటీ డైరెక్టర్ శ్రీ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా వారు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాలలో విద్యార్థుల పెంపునకు ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిగతంగా బాధ్యత తీసుకొని కృషి చేయాలని రాబోయే విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు మన పాఠశాల మరియు కళాశాలలో చేరే విధంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా కృషి చేయాలని వారు సూచన చేస్తూ, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ అకాడమిక్ క్యాలెండర్లతో పాటు పాఠశాల స్థాయి ప్రణాళికలతో విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని,అదేవిధంగా పాఠశాలలోని వివిధ అంశాలపై స్థానిక ప్రిన్సిపాల్ శ్రీమతి సాయి ఈశ్వరి తో వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వహణ పచ్చదనం పరిశుభ్రతలకు చక్కగా నిర్వహించుకునేందుకు ప్రణాళికలు రచించాలని సూచన చేశారు ఈ సందర్భంగా వారు పాఠశాల ఆవరణలో మొక్కను నాటి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అనేది మన జీవనశైలిలో భాగంగా చేసుకోవాలనారు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని వారు తెలియజెశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు....


# తల్లి మందలించిందని... అలిగి ఏటో వెళ్లిన వివాహిత



**మిర్యాలగూడ రూరల్, జూన్ 11,( ప్రజాజ్యోతి ):** రాకరాక పుట్టింటికి వచ్చిన వివాహితను.. పాత విషయాలు మనసులో పెట్టుకొని తల్లి మందలించడంతో మనస్థాపంతో ఎటో వెళ్లిపోయిన సంఘటన మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లి గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. రూరల్ ఎస్సై లక్ష్మయ్య వివరాల మేరకు యాద్గార్ పల్లి గ్రామానికి చెందిన కట్టెబోయిన నాగయ్య, పార్వతమ్మ దంపతుల కుమార్తె అయిన ధనలక్ష్మికి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన కొండ కృష్ణ తో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు కాగా జీవన 10 కోసం హైదరాబాద్ వెళ్లి మసాలా దినుసులు అమ్ముకుంటూ జీవిస్తున్నారు. కాగా ఈనెల తొమ్మిదో తారీఖున రాత్రి 7 గంటల సమయంలో పుట్టింటికి వచ్చిన ధనలక్ష్మిని తల్లి పార్వతమ్మ పాత విషయాలు దృష్టిలో ఉంచుకుని దుర్భాషలాడటంతో అక్కడినుండి ఎవరికి చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. పుట్టింటికి వెళ్ళిన భార్య తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకబ్ చేసినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో భర్త కృష్ణ బుధవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## ఏళ్ల తరబడి పేరుకుపోయిన మురుగు తొలగింపును హర్షిస్తూ
# ఎమ్మెల్యే బీఎల్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**మిర్యాలగూడ,జూన్ 11,( ప్రజాజ్యోతి ):** ఏళ్ల తరబడి పేరుకుపోయిన మురుగుతో, దుర్వాసనతో తల్లడిల్లిన కాలనీవాసులు... ఎమ్మెల్యే బిఎల్ఆర్ చొరవతో శుభ్రం కావడంతో.. హర్షం వ్యక్తం చేస్తూ మిర్యాలగూడ పట్టణంలోని 35 వ వార్డులో బుధవారం మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వార్డులో గల ప్రధాన మురుగుకాలువ ఏళ్ల తరబడి పూడికతీత కు నోచుకోక దుర్వాసనతో ప్రాంత ప్రజలుఇబ్బందులు పడుతుండగా స్పందించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్ చొరవ తీసుకొని యంత్రాలతో కాలవను పూడిక తీయించి సమస్యపరిష్కరించారు. దీంతో వార్డు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చిత్రపటానికి




పాలాభిషేకం చేశారు.ఎమ్మెల్యే బీఎల్ఆర్, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలి

భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్ట ప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తాం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జూన్ 11 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, ఒకవేళ ఎవరైనా రెవెన్యూ సదస్సులకు హాజరు కాలేకపోతే, ఈనెల 20 వరకు నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములను అన్యక్రాంతం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. అంతకుముందు కలెక్టర్ నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని 2 వ అంగన్వాడి కేంద్రాన్నిసందర్శించి “అమ్మ మాట అంగన్వాడి బాట” కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలతో మాట్లాడి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యపై తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రం లో నమోదు చేయించాలని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు కూడా అంగన్వాడీ లో నమోదు కావాలని, దీనిద్వారా ప్రభుత్వం వారికై ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు మంచి అవకాశం అని తెలిపారు. గర్భిణీ స్త్రీలు సమయానికి పరీక్షలు చేయించుకోవడంతో పాటు, పౌష్టికాహారం తీసుకోవాలని, లేనట్లయితే జన్యు లోపంతో పిల్లలు పుట్టే అవకాశాలు ఉన్నాయని, అంతేకాక పుట్టిన తర్వాత చనిపోయేందుకు పిల్లలు పుట్టకుండా ఉండేందుకు మేనరికం వివాహాలు, మూఢనమ్మకాల వంటివి పాటించవద్దని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం తో పాటు, ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెళ్లయిన మహిళలు గర్భిణీ కావాలనుకున్నప్పుడు 3 నెలల ముందు నుండే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషకాహారంతో పాటు, మెను లో ఎగ్ బిర్యానీ ని చేర్చడం జరిగిందని, దీనివల్ల ఆరోగ్యం బాగా మెరుగవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్న పిల్లలతో రైమ్స్ పాడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరావు, సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
కెవిపిఎస్ జిల్లా శిక్షణ తరగతులకరపత్రాలు ఆవిష్కరణ



**నల్గొండ జూన్ 11 (ప్రజా జ్యోతి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మతోన్మాదులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని రాజ్యాంగ రక్షణకు అందరూ ఐక్యం కావాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. ఈరోజు కట్టంగూరు మండల కేంద్రంలో ఈ నెల 22,23 తేదీలలో జరుగు కేవీపీఎస్ జిల్లా శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మణుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు.ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు.ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు.. ఆటలు, ఉద్యోగాల్లో రాణిస్తుంటే అది చూసి ఓర్వలేక ఒక ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణి ప్రవర్తన యావత్ దళితసమాజాన్ని అవమానపరిచే విధంగా ఉందన్నారు. గురు కులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా ? వారు వచ్చేది పూరి గుడిసెల నుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలని అవమానించడం తగదన్నారు. ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ గురుకులాలకు అవసరం లేదని వెంటనే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె ఉద్దేశం అర్థం అవుతుందన్నారు. ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వింత ప్రవర్తన యావత్ దళిత విద్యార్థుల భవిష్యత్ కు నష్టం జరుగుతుందన్నారు. ఆమెని వెంటనే గురుకుల నుంచి తొలగించి దళిత బడుగు బలహీన వర్గలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎందుకంటే ఇలాంటి అధికారుల వల్ల విద్యార్థిని విద్యార్థులు చదవలేక, అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.ఇలాంటి అధికారులను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని,అలుగు వర్షిణికి డ్రైవర్, ఇంట్లో వంట వాళ్ళు ఎందుకు? ఆమె పనులు ఆమె చేసుకుంటే చాలా బాగుంటదన్నారు. తను ఒక ఆఫీసర్ గా ఉండి కూడా అన్ని అనుభవిస్తూ రాజభాగాలు అనుభవిస్తూ దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడటం సబబు కాదన్నారు. ఇలాంటి అధికారి గురుకులాలకు సెక్రటరీగా ఉండరాదని, ఆమెను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వం తెలంగాణ గురుకులాలు కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ.. జిల్లాలో దళితులపై దాడులు దౌర్జన్యం జరుగుతున్న పోలీసులు ఎందుకు స్పందించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. జిల్లాలో పౌర హక్కుల దినం ఎందుకు జరపడం లేదని అన్నారు. కట్టంగూరు కేంద్రములో అంబేద్కర్ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రం రోడ్ వెడల్పులో తొలగించిన అధికారులు, విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని అన్నారు. విగ్రహం ఏర్పాటు లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు కెవిపిఎస్ జిల్లా ఆఫీసు బేరర్స్ గాదె నరసింహ ఒంటెపాక కృష్ణ బొల్లు రవీందర్ దండు రవి వంగూరి వెంకన్న ఉదోటి నరహరి పెరిక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు,గుర్తింపు లేని పాఠశాల, కళాశాలను వెంటనే రద్దు చేయాలి

వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్



**అడ్డగూడూర్ జూన్11 (ప్రజాజ్యోతి)** అడ్డగూడూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ అనుమతులు, గుర్తింపు లేని పాఠశాలలు, కళాశాలను వెంటనే రద్దు చేయాలని వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజల వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని లక్ష్యంతో తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తుంటే పలు కార్పోరేట్ విద్యా సంస్థలు వాళ్ళ జీవితాలతో చాలగటం ఆడుకుంటూ వాళ్ళ ను వివిధ రకాల ఫీజుల పేరుతో వేధిస్తున్నారు, ఎల్కేజీ నుండి ఇంజనీరింగ్ వరకు చదవాలనే ఆశా ఉన్న అధిక ఫీజులు వల్ల విద్యార్థులు అనేకమంది చదవలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్పోరేట్ వ్యవస్థ రద్దు కావాలంటే తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించినట్లయితే పాఠశాలలో అభివృద్ధికి నోచుకుంటాయి అని అన్నారు.ఈ కార్పోరేట్ వ్యవస్థ రద్దు కావాలంటే ఒక ఫీజుల నియంత్రణ చట్టం తెలవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని,ధర్నాలు, రాస్తారోకో చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నూతనంగా నియమితులైన మంత్రులకు అభినందనలు తెలిపిన

– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చండూరు జూన్ 11 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చాను. ఈరోజు నేను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నాను.



# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వలేదంటూ వాటర్ ట్యాంక్ ఎక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

**లి చండూరుజూన్ 11 ( ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పాటుపడే తమ నాయకుడు రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి దక్కకపోవడం విచారకమని అన్నారు. చండూర్ మున్సిపాలిటీలో వాటర్ ట్యాంక్ ఎక్కి నినాదాలు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి పదవుల్లో న్యాయం జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



# మారుపాకలో రెవెన్యూ సదస్సులు





నిడమనూరు,జూన్11(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు నిడమానూరు మండల పరిధిలోని మారుపాక పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం రైతు సదస్సులు నిర్వహించారు. ఉదయం 09 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన సదస్సులో రైతులు పాల్గొని తమ భూమి పట్టాలకు సంబంధించిన వివిధ రకాల సమస్యల్ని దరఖాస్తు రూపంలో అందించారు మారుపాక లో 95 దరఖాస్తులు వచ్చాయని తాహశీల్దార్ కృష్ణయ్య ,మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం లు తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం -2025 తీసుకొచ్చిందని తెలిపారు. చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు.అనంతరం గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 95 దరఖాస్తులు అందించారు. ఇందులో మిస్సింగ్ సర్వే నెంబర్- 9, పెండింగ్ మ్యుటేషన్- 5,విస్తీర్ణం సవరణ- 9, పివోటి రిమూవల్ - 7,అసైన్ మెంట్ -2,భూమి స్వభావం -1,ఫౌతి -1, ఇతర దరఖాస్తులు -61లు దరఖాస్తులు అందాయి.ఈకార్యక్రమంలో నిడమనూరు డిటి మల్లికార్జున్,ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు,జే.ఈశ్వర్ ,బి.ఆంజనేయులు,సిహెచ్ జనార్ధన్, అనిల్,రెవిన్యూ సిబ్బంది, ఊట్కూరు మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు కోమటి అంజి, శ్రీనివాస్ , శంకర్,రైతులు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రమాదాలకు అడ్డుకట్ట



హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ చెరువుకు గండి పడటంతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశారు. తరువాత అదే ప్రాంతంలో నీరు తీయడం కోసం గండి పెట్టారు. ఈ చెరువుకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయకపోతే ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. హుజూర్‌నగర్ పట్టణంలో చెరువు నీరు పోయేందుకు వరద కాలువ ఏర్పాటు చేసినా పూర్తిస్థాయిలో పూర్తి చేయకపోవడం వల్ల పెద్ద పెద్ద వరదలు వచ్చినప్పుడు పలు ప్రాంతాలకు వరద వచ్చి పడుతోంది. గత వరదల సమయంలో ముప్పును తప్పించేందుకు రహదారికి గండి పెట్టి నీటిని పంపించారు. వరద కాలువను పూర్తి చేసి చెరువు నీరు సక్రమంగా పోయేలా చర్యలు తీసుకోవాలి.

అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామ పరిధిలోని ఊర చెరువు కట్ట నాసిరకంగా తయారైంది. గతేడాది వర్షాలకు చెరువు నిండటంతో కట్ట తెగిపోయే పరిస్థితి నెలకొంది. దీంతో ఈ వేసవిలో చెరువు కట్టకు మరమ్మతులు నిర్వహించాలని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు చేపట్టలేదని వారు చెబుతున్నారు. ఈ ఏడాది వర్షాలకు చెరువు కట్ట తెగిపోతే పెద్ద ప్రమాదం సంభవిస్తుందని, చెరువు అంచున ఉన్న పొలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే కట్ట నుంచి రైతులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. గతంలో ట్రాక్టర్లు వెళ్లేవి, ఇప్పుడు సజావుగా వెళ్లలేని దుస్థితి నెలకొందని, ధాన్యం తోలుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు.

నడిగూడెం బస్టాండ్ సమీపంలో ఉన్న చౌదరి చెరువు అలుగు పైనుంచి రహదారి నిర్మాణం చేపట్టారు. చెరువు నిండి అలుగు పోస్తే ఈ రహదారిపై రాకపోకలు నిలిచిపోవాల్సిందే. ఏటా వర్షాకాలంలో చెరువు నిండిన సందర్భాల్లో నెల, రెండు నెలల పాటు ఈ రహదారిపై రాకపోకలు నిలిచిపోతాయి. ఇక్కడ రోడ్డు నిర్మాణ సమయంలో కాజ్‌వే నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. రోడ్డు నిర్మాణ పనులకే నిధులు మంజూరు కావడంతో కాజ్‌వే ప్రతిపాదనలకే పరిమితమైంది.

## టెన్త్ లో మండల టాపర్ కావ్యకు జిల్లా కలెక్టర్ సత్కారం




అనంతగిరి, జూన్,11 ( ప్రజా జ్యోతి ) పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాళ్లకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రశంసాపత్రాలు అందజేసి, అభినందించారు.ఇందులో భాగంగా శాంతినగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పగిడిపాల కావ్య 551/600 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించినందుకు గానూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సత్కరించారు.విద్యార్థిని కావ్య తోపాటు తో పాటు విద్యార్థిని విజయంలో అత్యుత్తమ కీలక పాత్ర పోషించినందుకు హెచ్ఎం పురుషోత్తంరావును కూడా సత్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ,వారు సాధించిన విజయాలను కొనియాడారు. 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి పై చదువులో కూడా ఇలాగే రాణించి పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చాలని మరియు వారి పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించడానికి యాజమాన్యానికి సహకారం అందించాలని ఆయన కోరారు.అదేవిధంగా విద్యార్థులకు వివిధ టాలెంట్ టెస్టుల ద్వారా ప్రతిభను వెలికితీస్తున్న పాలవరం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావును జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. .ఈ సన్మాన కార్యక్రమంలో డీఈవో కే అశోక్, ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు,మండల పాఠశాలల బోధకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రమాదంలో స్వేచ్ఛా ప్రజాస్వామ్యం

**టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య**

**ప్రశ్నార్థకంగా మారిన జర్నలిస్టుల ఐక్యత**

**టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ**

**విజయవంతంగా ముగిసిన జిల్లా మూడవ మహాసభలు**

దేశంలో, రాష్ట్రంలో జర్నలిస్టుల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని, అందులోనూ జర్నలిస్టుల ఐక్యత ప్రశ్నార్థకంగా మారుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్జీవో సమావేశ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలు అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ అశోక్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య, తాటికొండ కృష్ణ మాట్లాడుతూ గత ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏర్పడిందని గుర్తు చేశారు. సంఘం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాల కోసం ఎన్నో పోరాటాలు చేశామని తెలిపారు. గతంలో పనిచేసిన, ప్రస్తుతం కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్